క్లుప్తంగా

కంటైనర్ దగ్ధం



కంటైనర్‌లో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

జనగామ: క్లౌం బైపాస్ బ్రిడ్జి సమీపంలో ఓ కంటైనర్ దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. బియ్యం, ఆయిల్, చిప్స్ ఇతర ఆహార పదార్థాలతో వరంగల్ వైపు వెళ్తున్న కంటైనర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ పక్కకు తిప్పారు. దీంతో వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది. వెంటనే స్థానికులు పోలీసులు, అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి రేమండ్‌బాబు ఆధ్వర్యంలో ఫైర్ మెన్లు సాయికుమార్, కరుణాకర్, కనక మల్లేషం, కోటేష్‌బాబుల బృందం అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకు రాగా, అప్పటికే లక్షల్లో నష్టం జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చంపక్‌హిల్స్‌లో మంటలు..

చంపక్‌హిల్స్ ట్రాన్స్‌కో 400 కేవీ సబ్ స్టేషన్ ఏరియా అటవీ ప్రాంతంలో మంటలు వ్యాప్తి చెందాయి. ప్రమాదవశాత్తు ఎండిన చెట్లు, పిచ్చి మొక్కలు అంటుకోగా.. సబ్ స్టేషన్‌వైపు రావడాన్ని గమనించిన సిబ్బంది అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు.

సన్మానం



బచ్చన్నపేట: చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన రచయిత, గాయకుడు, కళాకారుడు కేమిడి కనకరాజును పలువురు ఆదివారం సన్మానించారు. కనకరాజు కళను గుర్తించిన యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ యునివర్సిటీ తమిళనాడు రాష్ట్రంలో గౌరవ డాక్టరేట్ అందించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, న్యాయవాది నక్క సిద్దులు, మల్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

బమ్మెర కవికి..



భుజేందర్‌ను సన్మానిస్తున్న కవులు

పాలకుర్తి: బమ్మెర గ్రామానికి చెందిన కవి మాన్యపు భుజేందర్ జనగామలో ఆదివారం జరిగిన ఉగాది కవి సమ్మేళనంలో పాల్గొని కవితలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయనను డాక్టర్ కల్నల్ భిక్షపతి, డాక్టర్ రాజమౌళి, జరసం అధ్యక్షుడు ఐలా సోమనర్సింహచారి, గుడికందుల కృష్ణ, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్ ఘనంగా సన్మానించారు.

చలివేంద్రం ప్రారంభం

చిల్పూరు: శ్రీపతిపల్లి గ్రామంలోని పీఏసీఎస్ గోదాం సమీపంలో గ్రామానికి చెందిన పాలబోయిన కుమార్ జ్ఞాపకార్థం ఆదివారం రాజు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల దృష్ట్యా ప్రయాణికులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి

కొడకండ్ల: ట్రాక్టర్ ఢీకొని గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై చింత రాజు తెలిపారు. రంగాపురం గ్రామానికి చెందిన గొడుగు గౌరయ్య(65) శనివారం పోస్టాఫీస్‌లో పెన్షన్ డబ్బులు తీసుకుని ఇంటికి వెళ్తుండగా రేగుల గ్రామానికి చెందిన అశోక్ మద్యం మత్తులో ట్రాక్టర్‌ను అజాగ్రత్తగా నడుపుతూ గౌరయ్యను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి గౌరయ్య మృతి చెందాడు. కుమారుడు యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పొదుపు చేసుకున్న డబ్బులు ఇచ్చి ఆదుకోండి

చిల్పూరు: ఉద్యోగ విరమణ చేసిన వివిధ శాఖల ఉద్యోగులు పెండింగ్ బిల్లుల కోసం ఎదురు చూసి విసిగి పోయారని కనీసం పొదుపు చేసుకున్న డబ్బులైనా ఇచ్చి ఆదుకోవాలని పెన్షనర్ల పోరాట కమిటీ బాధ్యులు ఇనుగాల ఇంద్రసేనారెడ్డి, విజేందర్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పొదుపుచేసుకున్న డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. తాము డీఏలు, పీఆర్‌సీలు అడగడం లేదన్నారు. కొంరెల్లి, భిక్షపతి, లక్ష్మయ్య, రవీందర్, మనోహర్, మహేందర్ పాల్గొన్నారు.

జనగామ: రామలింగేశ్వర స్వామి ఆలయంలో..



దేవరుప్పుల: సీతారాంపురంలో..



బచ్చన్నపేట: పంచాంగ శ్రవణానికి హాజరైన భక్తులు



జనగామ: వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో..



జనగామ: బాణాపురం వేంకటేశ్వర ఆలయంలో పంచాంగం వినిపిస్తున్న సిద్ధాంతి కృష్ణమాచారి



ఊరూరా ఉగాది వేడుకలు

జిల్లా వ్యాప్తంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. షడ్రుచులతో పచ్చడి తయారు చేసుకుని ఇంటిల్లి పాది ఆస్వాదించి వేడుకలు నిర్వహించుకున్నారు. పండుగ సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భక్తులకు పంచాంగం చదివి వినిపించారు.

– సాక్షి నెట్‌వర్క్



లింగాలఘణపురం: మల్లన్న గుడికి పచ్చడి నైవేద్యం తీసుకెళ్తున్న రజకులు



జనగామ: పంచాంగం వినిపిస్తున్న శ్రీనివాసశర్మ



తరిగొప్పుల: నర్సాపూర్‌లో పంచాంగం వింటున్న ప్రజలు



జనగామ: సంతోషిమాత ఆలయంలో..



పాలకుర్తి టౌన్: సోమేశ్వర ఆలయంలో ఉగాది సందర్భంగా అర్చకులు పండిత సన్మానం చేస్తున్న జనగామ సబ్ కోర్టు జడ్జి సందీప



జనగామ: వాస్తుగణపతి ఆలయంలో..



నర్మెట: హనుమాన్ దేవాలయంలో..



జనగామ: గుండ్లగడ్డ ఉమామహేశ్వర ఆలయంలో..



జఫర్‌గఢ్: పంచాంగం చదువుతున్న శశిధర్‌శర్మ



పాలకుర్తి టౌన్: సోమేశ్వర ఆలయంలో పంచాంగం చదువుతున్న నాగరాజు



దేవరుప్పుల: గంగాదేవికి మొక్కులు తీసుకెళ్తున్న యాదవులు



బచ్చన్నపేట: బీరప్ప గుడిలో పూజ చేస్తున్న భక్తులు



బచ్చన్నపేట: పచ్చడి పంపిణీ చేస్తున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేష్‌కుమార్



స్టేషన్‌ఘన్‌పూర్: తిరుమలనాథ స్వామి ఆలయంలో..



జనగామ రూరల్: శామీర్‌పేటలో..



జఫర్‌గఢ్ పంచాంగం వినిపిస్తున్న ప్రకాశ్‌శర్మ



లింగాలఘణపురంలో..



రఘునాథపల్లి: పంచాంగం వినిపిస్తున్న వేదపండితులు

రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గబ్బెటలో జెనిగల అంజయ్య అధ్యక్షతన జరిగిన సీపీఐ మహాసభలో ఆయన మాట్లాడారు. కొందరికి రుణమాఫీ చేసి మిగతా వారికి చేయక పోవడం తగదని, ఇప్పటికైనా రైతులందరికి రుణమాఫీ చేసి తీరాలన్నారు. సాగు నీరందక ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందించాలని, గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయిన పొగాకు రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ మండల నాయకులు కందుకూరి మల్లేశం, గందె వెంకటేశ్వర్లు, చిట్యాల ఉప్పలయ్య, నర్సింహులు, చీమల వెంకటయ్య, పోషబోయిన కొమురయ్య, చిట్యాల నరేందర్, కోతి అంజనేయులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

కొడకండ్ల: మండలకేంద్రంలోని ముస్లింలకు ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. మసీద్‌లో సాయంత్రం ప్రార్థన తర్వాత ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, మండల ఇన్‌చార్జ్ ప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవిందర్, మార్కెట్ డైరెక్టర్ దేశగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



విందులో పాల్గొన్న ముస్లింలు

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్



స్టేషన్‌ఘన్‌పూర్: ఛాగల్లు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చేపూరి చిరంజీవి తన జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎమ్మెల్యే శ్రీహరికి ఆయన ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కృష్ణమూర్తి

శివునిపల్లికి చెందిన అభ్యుదయ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్, మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకుడు పోశాల కృష్ణమూర్తి ఉగాది పర్వదినం సందర్భంగా హనుమకొండలో ఎమ్మెల్యే శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మోదీ పాలనలో దేశం అభివృద్ధి

జఫర్‌గఢ్: ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని బీజేపీ వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొరుకొప్పుల నాగేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం వీక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పులి శ్రవణ్‌కుమార్‌గౌడ్, ఎదులాపురం మదన్‌మోహన్, గోదారి సాయిరాం, తాటికాయల హరికృష్ణ, పిట్ట రాజు, పవన్‌యాదవ్, చావనబోయిన శ్రీనివాస్, మొట్టక ప్రేమ్‌కుమార్, చంద్రమౌళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ మార్గదర్శకాలతో సమగ్రాభివృద్ధి

దేవరుప్పుల: దేశ ప్రధాని మోదీ మార్గదర్శకాలను ఆచరిస్తే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని మన్‌కీబాత్ మండల కో ఆర్డినేటర్ సుంకరనేని కోటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మన్‌కిబాత్ కార్యక్రమంలో భాగంగా పీఎం మోదీ ఆన్‌లైన్‌లో దిశ దశ నిర్దేశం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో యువత జీవనోపాధి మెరుగు కోసం పలు ఉదహారణలతో సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్, మండల అధ్యక్షుడు పెద్దగొని రాజు, మండల మాజీ అధ్యక్షుడు బాగాల నవీన్‌రెడ్డి, కాసాని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



జఫర్‌గఢ్: మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

తాగునీటి బోరు ఏర్పాటు

చిల్పూరు: కొండాపూర్ గ్రామంలో తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో కాంగ్రెస్ నాయకులు పుట్ట రాజు, గాలిరాజు, మారబోయిన ఎలయ్యలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి విన్నవించారు. వెంటనే ఆయన స్పందించి బోరు వేయించారు. ఉగాదిని పురస్కరించుకుని ఆదివారం బోరును నాయకులు ప్రారంభించగా మహిళలు నీటిని పట్టుకున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బోర్ వద్ద నీటిని పట్టుకుంటున్న మహిళలు

ప్రమాదకరంగా వాటర్ ట్యాంకు

- ఎప్పుడు కూలుతుందోనని స్థానికుల ఆందోళన
- ట్యాంకు లోపల పెచ్చులూడి బయటకు వచ్చిన ఇనుప సలాకులు
- కొత్త ట్యాంకు నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి

జఫర్‌గఢ్: ప్రజల దాహార్తిని తీర్చేందు కోసం కొన్నేళ్ల క్రితం ప్రభుత్వం మండల కేంద్రంలో మాల్చగుట్టపై నిర్మించిన ఓహెచ్‌ఎస్‌ఆర్ వాటర్ ట్యాంకు ప్రమాదకరంగా మారింది. ఈ వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతోందనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామ శివారులోని వడ్డెగూడెం వాసులకు తాగునీరు అందించేందుకు మాల్చగుట్టపై 2 లక్షల లీటర్ల కెపాసిటీతో వాటర్ ట్యాంక్‌ను నిర్మించి గుట్ట దిగువన పెద్ద చెరువు కింద బావిని ఏర్పాటు చేశారు. బావిలోని నీటితోపాటు, మిషన్‌భగీరథ ద్వారా ట్యాంకులోకి నీటిని పంపింగ్ చేస్తున్నారు. ట్యాంక్ నుంచి నీటిని వడ్డెగూడెంతో పాటు జఫర్‌గఢ్ గ్రామాల ప్రజలకు నల్లాల ద్వారా అందిస్తున్నారు. కాగా, వాటర్ ట్యాంక్ ప్రస్తుతం దెబ్బతిని పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ట్యాంక్ చుట్టూ పగుళ్లు రావడంతో పాటు లోపలి భాగం పూర్తిగా దెబ్బతింది. ఇప్పటికే పై పెచ్చులు ఊడిపోయి ఇనుప సలాకులు బయటకు కనిపిస్తున్నాయి. దీనివల్ల వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అలాగే మిషన్ భగీరథ, జీపీ సిబ్బంది రోజూ నీటిని వదిలేందుకు ట్యాంకు వద్దకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లి పని చేయాల్సిన దుస్థితి నెలకొంది. రెండు గ్రామాల ప్రజలు తాగునీటి కోసం ఇదే వాటర్‌పై ఆధారపడి ఉన్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించినా స్పందన రాలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ట్యాంకు కూలిపోకముందే కొత్తది నిర్మించి తాగునీటి సరఫరాకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



సలాకాలు బయటకు తేలిన ట్యాంకు లోపలి భాగం



కూలేందుకు సిద్ధంగా ఉన్న ఓహెచ్‌ఎస్‌ఆర్ వాటర్ ట్యాంక్

వాటర్ ట్యాంకు ఎప్పుడు కూలుతుందో తెలియదు



మాల్చగుట్టపై ఉన్న వాటర్ ట్యాంక్ ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు కూలి ఏ ప్రమాదం జరుగుతుందో తెలియకుండా ఉంది. ట్యాంకు లోపల పెచ్చులు ఊడి సలాకులు బయటకు తేలాయి. ట్యాంకు ద్వారానే వడ్డెగూడెం, జఫర్‌గఢ్‌కు తాగునీరు అందుతుంది. ఇప్పటికైనా కొత్త ట్యాంకు నిర్మించాలి.

– గందం చంద్రమౌళి, వడ్డెగూడెం

కొత్త ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం..

మాల్చగుట్టపై ఉన్న వాటర్ ట్యాంకు ప్రమాదకరంగా ఉందన్న విషయం తెలిసిందే. దీని స్థానంలో మరో రెండు కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం కోసం ప్రభుత్వానికి గత ఏడాది ప్రతిపాదనలు పంపడం జరిగింది. ఒకటి 120 కేఎల్ సామర్థ్యం గల ట్యాంక్ కాగా మరోకటి 60 కేఎల్, ఇవి రెండు మంజూరు కావాల్సి ఉంది.

– సుకన్య, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

అధికారుల నిర్లక్ష్యంతో గుంత



కోతకు గురై మెయిన్‌రోడ్డుపై గుంత

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఎస్‌ఆర్‌ఎస్‌పీ బ్రిడ్జి వద్ద మెయిన్‌రోడ్డుపై ఏర్పడిన గుంత ప్రమాదకరంగా ఉంది. మొండ్రాయి–వెలిశాల ఆర్‌అండ్‌బీ రోడ్డు ఆధునికీకరణలో భాగంగా డబుల్ రోడ్డుగా మార్చారు కాని బ్రిడ్జి వద్ద రోడ్డు చివరకోతకు గురవుతున్నా అధికారులు ముందు చూపుగా వర్షపు వరద నీటికి అడ్డుకట్ట వేసేందుకై చర్యలు తీసుకోలేదు. దీంతో గత వర్షా కాలంలో వరద నీటికి బ్రిడ్జి వద్ద రోడ్డు అంచు కోతకు గురై గుంతగా మారింది. రోజురోజుకు గుంత పెద్దగా మారుతున్నా పట్టించుకొనే నాథుడు కరువయ్యారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మెయిన్ రోడ్డుపై ఏర్పడిన ఈ గుంతలో వాహనాలు అదుపు తప్పి పడితే ఘోర ప్రమాదం చోటు చేసుకునే దుస్థితి నెలకొంది. ప్రమాదాలు చోటు చేసుకొంటేనే స్పందిస్తారా ప్రమాదకరంగా మారిన గుంతను అధికారులు పట్టించుకోరా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రమాదం చోటు చేసుకొక ముందే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

నంది పురస్కార అవార్డు అందజేత

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన మానెపల్లి జ్యోతి,రాములు దంపతుల కుమార్తె హర్షిత ఉగాది, నంది పురస్కార అవార్డును అందుకుంది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలోని త్యాగరాజగాణ సభలో జరిగిన కూచిపూడిలో ప్రతిభ చూపడంతో సంగీత నాట్య గురువులు నంది పురస్కారం అవార్డును అందించారు. ఈ మేరకు హర్షితను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న హర్షిత